# ఆర్జీ1 లో మహిళలకు ఆటల పోటీలు



**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సింగరేణి ఆర్జీవన్ ఆద్వర్యంలో మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలు గురువారం స్థానిక జీఎం కాలనీ లోని గోదావరి కళా ప్రాంగణం లో జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్జి1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరై పోటీలను ప్రారంభించారు.మహిళలు అధిక సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.పిరమిడ్ విత్ గ్లాస్,బాల్ ఇన్ బాస్కెట్,లెమన్ ఇన్ స్పూన్,మ్యూజికల్ చెయిర్,సూదిలో దారం,త్రోబాల్,బాంబ్ ఇన్ దిసిటి తదితర ఆటలలో పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఈనెల 8న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ కిరణ్ బాబు,ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య,సేవా జాయింట్ సెక్రటరి బీనాసింగ్,సీనియర్ పిఓ లు హనుమంతరావు,శ్రావణ్ కుమార్,స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ సంతోష్ రెడ్డి,స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేశ్,సేవా కోఆర్డినేటర్ తిరుపతి పాల్గొన్నారు.

# 8ఇంక్లైన్ కాలనీ లో బిజెపి సంబరాలు



**అగ్నిధారన్యూస్ 8ఇంక్లైన్ కాలనీ**

ఎనిమిదవ కాలనీ బిజెపి కమిటీ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా ఎనిమిదవ కాలనీలో బిజెపి శ్రేణులు స్వీట్స్ మరియు టపాకాయలను పేల్చి సంబరాలు జరుపుకున్నారు రాబోయే రోజుల్లో బిజెపి 8వ కాలనీలో ఐదు డివిజన్లో బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు బిజెపి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని మన గెలుపుకు నిదర్శనమే ఈ గ్రాడ్యుయేట్స్ ఉపాధ్యాయ ఎన్నికలని పలువురు బిజెపి శ్రేణులు అన్నారు బిజెపికి మద్దతు తెలిపిన వివిధ సంఘాలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు మూకిరి రాజు,ఆకులశశికుమార్,దాసరి శ్రీనివాస్,ఆకుల కుమార్ గౌడ్,పోట్ల వెంకటి,లింగం నాయక్, పాషా,కడారి సురేష్ పటేల్ ,మంద సాయి ప్రణీత్, బి ఎం ఎస్ నాయకులు సారంగ పాణి, దావా రాజిరెడ్డి,అరుకాల ప్రసాద్,రౌతు రమేష్,అశోక్ రెడ్డి,భువనగిరిభాస్కర్,కృష్ణ,ముత్యాల బాలయ్య,నాడెం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏసిబి చిక్కిన ధర్మపురి మున్సిపల్ కమీషనర్




**అగ్నిధారన్యూస్ ధర్మపురి/ పెద్దపల్లి జిల్లా**

ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ 20 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు గురువారం సాయంత్రం పట్టుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చటాం



**ఇక లోకల్ బాడీ కూడా సత్తా చాటుతాం**

**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్ :**

మండలంలో ఇటీవల జరిగి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు రెండూ చోట్ల విజయం సాధించిన సంధర్బంగా మహమ్మదాబాద్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు బాణ సంచ కలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. జిల్లా ఉపధ్యక్షుడు కేశవులు మాట్లాడుతూ రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో కుడా బీజేపీ అభ్యర్థులు కచ్చితంగా గెలుస్తారు. ఉపాధ్యాయులకు. గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మూస నరసింహ, జిల్లా ఉప అధ్యక్షుడు కేశవులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కృష్ణ, రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాశీ నాథ్, జయవర్ధన్ రెడ్డి, సత్య నారాయణ రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షుడు రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నంచర్లలో ముక్కోటి మైసమ్మ జాతర



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :**

మండలంలోని నంచర్ల గ్రామంలో శనివారం ముక్కోటి మైసమ్మతల్లి జాతర ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి శనివారం ఉదయం అభిషేకం, సాయంత్రం బండ్లోత్సవము నిర్వహిస్తారు. ప్రతీ సంవత్సరం వైభవంగా నిర్వహించే జాతర ఉత్సవాల్లో నంచర్ల గ్రామ ప్రజలే కాకుండా మండలంలోని గ్రామాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామస్తులు అమ్మవారికి ఆదివారం బోనాలు సమర్పించుకున్నారు. సోమవారం ఆలయం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. జాతర ఉత్సవాల్లో పాల్గొనడానికి విచ్చేసే భక్తుల కోసం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొంటారు.


# ఆవర్లీ బేసుడ్ టీచర్స్ సమస్యలు పరిష్కరించాలని ఎంఈఓ కు వినతి పత్రం



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"**

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రములో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో గంటల ప్రాదిపాదికన ( హెచ్ బి టి )14మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.వారికీ సెప్టెంబర్ మాసం నుండి జీతాలు రావడం లేదని దాని గురించి ఎవరు పటించుకోవడం లేదని ముఖ్య%శీ%గా అక్టోబర్ మాసం డిసెంబర్ మాసం కావలిసి రాయికోడ్ పాఠశాల ఆవర్లీ బేసుడ్ టీచర్స్ ఉపాధ్యాయుల జీతలు ఆపడం జరిగిందని ఎంఇఓ అంజయ్య తో ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.మీ ద్వారా పై అధికారులకు తెలియజేసి జీతాలు వచ్చేటట్లు చూడాలని విన్నవించడం జరిగింది.ముక్యంగా ఇక్కడ రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేకపోవడం ఇంచార్జి ఉండటం వల్ల సకాలంలో బిల్లులు చేయకపోవడం వల్ల ఆలస్యం అవుతున్నాయి.సకాలం లో జీతాలు రాకపోవడం వలన ఆవర్లీ బేసుడ్ టీచర్స్ కుటుంబాలు చాలా కష్టాలు ఎదుర్కోవడం జరుగుతుంది. అని మోరపెట్టుకోవడం జరిగింది.ఇంచార్జి ప్రిన్సిపాల్ ఇక్కడ వుండే ఒక రెగ్యులర్ ఉపాధ్యాయురాలిని ఇంచార్జి గా ఉంచి ఆవర్లీ బేసెడ్ టీచర్స్ లను సూటి పోటీ మాటలతో,మనోవేదనకు గురి చేయడం జరుగుతుంది అని తెలపడం జరిగింది.ఆవర్లీ బేసుడ్ టీచర్స్ సమస్యలు పరిష్కరించి మాకు న్యాయం చేయాలనీ కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆవర్లీ బేసుడ్ టీచర్స్ లు శివ శంకర్,మోహనరాజ్,సుధాకర్, మమత,సౌమ్య,లక్ష్మి,బసమ్మ,సంధ్య

# పేదింటి వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ డబ్బు తో పాటు చీర కనుక



**-మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

రంగారెడ్డి జిల్లాలోనే పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ట్రస్ట్ ఏదైనా ఉందంటే అది కడ్తాల్ మండలంలోని జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అని చెప్పుకోవచ్చు. ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ నిరంతరం ప్రజాసేవ చేస్తూ ప్రజలతోనే మమేకమవుతూ వారికి ఏ కష్టం వచ్చినా తన సొంత కష్టంగా భావించి ట్రస్టు ద్వారా అనేక పేద ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు. జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అనేది పేద ప్రజలకు అండగా ఉంటుందనే భరోసాను కల్పిస్తున్నారు. పేదింటి టి ఆడపిల్లల పెళ్లిలకు మేనమామ కట్నం కింద 21000 తో పాటు పట్టుచీరను కానుకగా అందిస్తున్నారు. తాజాగా మైసిగండి గ్రామానికి చెందిన కేతావత్ నీలా రెడ్య దంపతుల కుమార్తె అశ్విని వివాహానికి 21000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు పట్టుచీరను కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో ,మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ హరిచంద్ నాయక్ మాజీ ఎంపీటీసీలు సక్రి ప్రియా రమేష్ మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు నాయకులు రవి రాజా శ్రీను గోపాల్ రాజశేఖర్ గోపాల్ బిక్కు మల్లేష్ హిరా రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బీజేపీ చీకటి రాజకీయలతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం

**-బిఆర్ఎస్ బిజెపి ది ఫెవికాల్ బంధం**

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



ఇటీవల జరిగిన టీచర్స్, గ్రాడ్యువేట్ ఎన్నికల్లో బీజేపీ గెలవడం బీజేపీ, బిఆర్ఎస్ చీకటి రాజకీయలతోనే జరిగింది అని కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఎక్కడా చెక్కు చెదరలేదు అని తలకొండ పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గత పదేళ్ళలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతి తో కేసీఆర్ కుటుంబం అనేక కేసులలో ఉంది దీంతో క్విడ్ ప్రో కో పద్ధతిన బిఆర్ఎస్ బీజేపీ లు వారి వారి లాభాల కోసం పని చేస్తున్నాయి.అని గత పార్లమెంట్ ఎన్నికల ముందు నుంచే ఈ ఒప్పందాలు అమలు అవుతున్నాయి పార్లమెంట్ ఎన్నికలలో కూడా బిఆర్ఎస్ పూర్తిగా లోపాయకారి ఒప్పందం తో బీజేపీకి మద్దతు ఇవ్వడం వల్లనే బీజేపీ 8 సీట్లు గెలిచింది . అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ 22 మంది ఆ ప్రాంతంలో ఎమ్మెల్యేలు ఉన్న కూడా పోటీకి దూరంగా ఉండి బీజేపీని గెలిపించడం ఎంత వరకు న్యాయం కాంగ్రెస్ గెలవలేదు అంటున్న బి ఆర్ ఎస్ ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీకి జీరో వచ్చిందని గుర్తు చేసుకోవాలి .ఇది తాత్కాలిక విజయమే ఈ ఎన్నికలకు రాబోయే ఎన్నికలకు ఏమి సంబంధం ఉండదు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.

